**ఆత్మానుసారులు ఆత్మ విషయములను 'మనస్కరింతురు'. ★**

దేవుడు ఆత్మని బైబిలు చెబుతుంది. ఆయాత్మను గూర్చి ఎరగాలంటే శరీరానుసారమైన మనస్సుతో జీవిస్తూ ప్రయాసపడేవారికి సాధ్యం కానిదని చెప్పగలం. ప్రతివారిలోను ఆత్మ ఉందని, అది దేవుడు పెట్టిన దీపమని బైబిలు చదువుతున్నవారికి తెలుసు. ఆయాత్మనే 'ఆర్పకుడి' అని దేవుడు మనల్ని హెచ్చరించిన సంగతీ క్రైస్తవులు బైబిల్లో చదవక మానరు. అందువల్ల దేవుడు మనందరిలో ఉంచిన తన ఆత్మను ఆర్పుకోకుండా ప్రతిదినం వెలిగించుకుంటూ మన వెలుగు లోకాన ప్రకాశింపజేయాలి. ఇందుకు విరుద్ధంగా మీ జీవితాలున్నట్లైతే మీరు క్రైస్తవులు కారు. అట్టివారు కేవలం క్రైస్తవులన్పించుకుంటున్నవారు.

దైవాత్మ చెప్పు సంగతులను ఎరగాలంటే ఆయన మనలో దీపంగా పెట్టిన ఆయన ఆత్మను ఆరిపోకుండా వెలిగించుకోవాలి. ఆ బాధ్యత మనపైనే ఉందన్నది గమనార్హం. ఇలా బ్రతికేవారికే బైబిల్లోగల దేవుని మనస్సు అవగతమౌతుంది. వారే దేవుని ఉద్దేశ్యాలను లోకంలో అందరికీ వినిపిస్తూ కన్పడేట్లు ఆవిష్కరించగలరు. ఇందుకూ బైబిలే సాక్ష్యం.

**దేవుని ఆత్మ 'అన్నిటిని' దేవుని 'మర్మములను కూడ' పరిశోధించు చున్నాడు. ★**

చదివారుగా! దేవుని ఆత్మను ఆర్పుకోక వెలిగించుకుంటూ దినదినానికి తమ ప్రకాశాన్ని లోకాన ప్రసరింపజేసుకున్న వారికి బైబిల్లోగల దేవుని మనస్సు సుళువుగానే అర్థమౌతుంది. అట్టివారు దేవుని దేవునిగానే లోకానికి ప్రకటిస్తారు. దేవునితో ఎవర్నీ సమం చేసేందుకిష్టపడరు. చేయరు కూడా.




ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ★
ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు
మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★

లోకంలో జీవించే కొద్దిపాటి జీవితానికే సుఖ భోగాలందించేందుకు ప్రయాసపడువారే ఇష్టారాజ్యంగా వ్రాస్తారు.. చెబుతారు. దేవుని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని లోకంలో శరీరానుసారంగా జీవించేవారితో సమానునిగా చేస్తారు. తద్వారా పొగిడించుకున్నవారూ, పొగడినవారూ శాపగ్రస్తులవుతున్నారు. ఎందుకంటే నా మహిమను మరి ఎవనికి ఇచ్చువాడనుకానని దేవుడే బైబిల్లో వ్రాయించారు. అలాగే 'ఇతను సమానుడని ఎవని నాతో సమానునిగా చేయుదరనీ' దేవుడు మనల్ని ప్రశ్నించిందీ చదువగలం. కాబట్టి జాగ్రత్త!

ఈ లోకానికి మన ప్రభువైన యేసుక్రీస్తే ఓ వరం. ఇది బైబిలు సంపూర్ణంగా ప్రకటించింది. అందుకెన్నో రుజువు లున్నాయి.. ఆథ్యాత్మికంగా భౌతికం గానూ. అందువల్ల డబ్బుకోసమో, మరింకదేనికోసమో ఎట్టి ప్రలోభాలకు క్రైస్తవులు గురియై ఎవరిని గూర్చి దేవునికి సాటియైనవానిగా, వరపుత్రునిగా చెప్పరు.. వ్రాయరు.

'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చెబుతున్నదదే. 'మనకు కుమారుడను గ్రహించబడెనని' యెషయా గ్రంథంలో వ్రాసింది చదువుతున్నాం. ఆ కుమారుడే యేసుక్రీస్తని క్రొత్త నిబంధన గ్రంథము 'సంపూర్ణంగా' బయల్పరచింది. సర్వలోకులకు తండ్రియైన దేవుడు ఆ కుమారున్నే ఏర్పరచుకొన్నానని చెప్పిన దేవుని మాటను మొదటే ఈ ఆర్టికల్లో మీరు చదివారు. ఇంతగా బైబిల్లో దేవుని మనసు ఆవిష్కారమౌతున్నా అనేకులు గ్రహింపకున్నారెందుకో ఆలోచించాలి. ఒకడు అదిగో యేసుహస్తం దిగొచ్చుట చూస్తున్నానంటాడు. మరొకామె పిచ్చిపిచ్చి పదాలు వల్లెవేస్తూంటుంది. మరొకడు రాత్రే హస్తం ముట్టిందంటాడు. మరో పిచ్చోడు ఇంకాస్త ముందుకెళ్లి పరలోకానికి ప్రభువే తీసుకెళ్లాడంటాడు. నరకాన్నీ చూసానంటాడు. ప్రభువూ నేనూ ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడే మాట్లాడుకొంటామన్నవారూ ఎక్కువే. ప్రభువు చెబితేనే ఇవన్నీ చేస్తున్నానంటాడు ఒకడు. ఈ రాత్రే మరో మార్మాన్ని ప్రభువు వచ్చి చెప్పాడంటాడొక మూర్ఖుడు. క్రొత్త క్రొత్త విషయాలు, ఈ లోకసంబంధ స్థిరచరాస్తుల విషయాలు, కాలేజీల విషయాలు ప్రభువే మాతో చెప్పాడంటూ వాటిని కూర్చుకొంటూ, పోగేసుకుంటూ 'పోతున్నా'రెందరో! ఇవన్నీ దైవసంబంధాలు కావని అందరూ ఎంత వేగంగా ఎరిగితే అంత మంచిది. దేవుని ఆత్మ దేవుని సంగతులే చెబుతుంది. దేవుని కార్యాలను బయల్పరస్తుంది. అవి మానవులకందనివి. బైబిలు అట్టి సాక్ష్యాన్నే ఇచ్చింది. పైన చెప్పుకున్నట్లు లోకసంబంధమైన వాటిని గూర్చి దైవాత్మ చెప్పదు, బయల్పరచదు. లోకసంబంధ చరస్థిరాస్థులు మనకంటే ఇతరులకెన్నో ఉన్నాయి. వాటిని వారు మనకంటే ఎక్కువే పొందారు. కాలేజీలున్నాయి. వాటిని నిర్విఘ్నంగా నడుపుతూనే ఉన్నారు.

మనుషులు సుళువుగా చేస్తున్న వాటినే దేవుని ఆత్మ బయల్పరుస్తూ చేయుటకు సహకరిస్తుందా? ఆలోచించాలి. అవి నడుపుటకు, పొందుటకేనా దేవుని ఆత్మ! ఇది చాలా విడ్డూరం.. కాదు కాదు ఘోరం. భౌతికావసరాలకు దైవాత్మ సహాయం కోరేవారు దేవుని మనసెరుగనివారే. ఇతరులకు వారికి తేడాయేలేదు. దేవుని కార్యాలు బలమైనవి.. ఘనమైనవి. అవి మనలో చేసి లోకానికి చూపుతారు దేవుడు. తద్వారా తన్ను తాను మహిమ పరచుకోవాలనుకుంటారు. అందుకే యేసు పలికిన మాట మీకోసారి గుర్తుచేస్తున్నా... మనుష్యులకు 'అసాధ్యమైనది' 'దేవునికి సాధ్యం'. దేవుడు మనయెడల కలిగున్నదాన్ని మాత్రమే మనజీవితాల్లో నెరవేరేట్లు కోరాలి. అవి అనూహ్యమైనవి అజరామరమైనవని గుర్తించండి. సామాన్యంగా అన్పించేవి, ఇతరులిప్పటికే చేస్తున్నవి, చేయ సంకల్పించినవే మీరూ చేయాలన్న ఉత్సుకత చూపకండి. చూపితే దేవుని కార్యాలు మీ జీవితాల్లో చూడలేరు. దేవుడు ఎవరికీ కన్పడరంటే మనలో చాలా మందికి పట్టరాని కోపమొస్తుంది. ఎందుకంటే అట్టి బోధల్తో కాలం వెల్లబుచ్చేసారిప్పటికే. ఈయన నేనేర్పరచుకొనిన నా కుమారుడు' అని మొదట్లోనే యేసుక్రీస్తుని గూర్చి చదివారుగా..! అప్పుడే దేవుడు మరోమాట కూడా అన్నారు. అదీ చదవండి. వఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములో నుండి వచ్చెను.

ఇప్పుడాలోచించి చెప్పండి. తండ్రియైన దేవుడు తన ప్రియకుమారుడైన యేసు మాటను వినమంటున్నారా?' లేక కనబడుతూ చెబుతాడంటున్నారా? దేవుడు వ్రాయించిన మాటలే మనం చదవాలి. వాటిద్వారా దైవచిత్తాన్ని ఎరగాలి. లోకానికి ప్రకటించాలి. బైబిల్లో అనేక చోట్ల వినమనే ఉంది. యేసుకూడా చదవలేదా అనే ప్రశ్నించారు. ఆయనే ఇప్పటివరకు కనబడి అందరికీ చెప్పేదుంటే ఇక బైబిలెందుకు? వృథాయేగా? కొన్నివందల సంవత్సరాలు దేవుడు 'దీర్ఘశాంతముతో' వేచియుండి లేఖనాలను వ్రాయించి భద్రపరచి ఉంచుట వెర్రితనమేగా? దేవుడు ప్రతిరోజూ ప్రతివానికి కన్పడి చెప్పగల సమర్థుడేగా! అలా కన్పడి చెప్పేబదులు బైబిలెందుకు వ్రాయించారు? ఆలోచించాలి. ఈ రోజు ఎవరికైనా ఎదైనా క్రొత్త విషయం చెప్పారంటే బైబిల్లో దాన్ని వ్రాయించుట దేవుడు మరచారనేగా అర్థం. మతిమరపువాడు దేవుడెట్లవగలడు? ఆలోచించాలి. కాబట్టి తప్పుడు రాతల్తో, బోధల్తో దేవుని మనతో సమానునిగా చేయకండి.

**అందుకు యేసు నీవు దేవుని వరమును – నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్నవాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు. ★**

పై వాక్యంద్వారా స్వసాక్ష్యమిచ్చుకున్న మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని వరము. ఆ వరమే మన పాలిట రక్షణకు కారణమైంది. ఇది దేవుని వలన మనకు దయచేయబడిన 'ఉచిత కృప'. ఇది బైబిలు లోకానికి వెల్లడిచేసిన 'సత్యము'. దాన్నెరుగుట మనందరికీ అవశ్యం. ఎరిగినదాన్ని ఇతరులకు తెల్పుటే దేవుని పనిచేయుట. ఆ పని మన బ్రతుకుల్లో శక్తిలోపం లేకుండా చేయాలి. మన నుంచి దేవుడు కోరేదదే. మనం దేవుని చిత్తానుసారం ఈ లోకాన జీవించేందుకే ప్రయత్నించాలి. దేవుడే సహాయకులై నడుపుతారు. అప్పుడు పౌలువలే మనం ఇలా అనగలం..

**చెప్పశక్యము కాని 'ఆయనవరమును' గూర్చి 'దేవునికిసోత్రము!' ★**

దేవుని వరమైన యేసుక్రీస్తే దైవ పుత్రునిగా లోకానికి వచ్చి 'శకపురుషుడై' తనయందు అనగా క్రీస్తుశకంలో లోకాన్ని పాలిస్తున్న 'దేవుని వరపుత్రుడే' మన ప్రభువైన యేసుక్రీస్తు.

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. -ఎడిటర్**

---

'క్రైస్తవనాడు' పేపరు 'సంచలనం' ఆర్టికల్స్‌తోబాటు గత సంవత్సరాల నుంచి విశాఖ కేంద్రంగా వెలువడిన 'క్రైస్తవనాడు' పేపర్లలో గల 'సంచలనాత్మక' బైబిలు వివరణలున్న ఆర్టికల్స్‌ను కలుపుతూ ఓ ప్రత్యేక 'క్రైస్తవనాడు' విడుదలవబోతోంది! అతి తర్వలోనే అది విడుదలయ్యేట్లు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరని మనవి. సంచలనాత్మక వివరణలన్నీ సత్యానుకూలంగానే ఉంటూ దుర్బోధకుల నోళ్లు మూయిస్తాయి.. తిరిగి ప్రశ్నించలేని విధంగా ఆ వివరణలు ఉంటాయి. అందుకు మునుపటి 'క్రైస్తవనాడు'ల్లోని రచనలే సాక్ష్యాలు. దుర్బోధకులు ఎంతటివారైనా వారు దేవుని యెదుట అనగా వాక్యం యెదుట తమ్మును తాము తగ్గించుకొంటారన్న ఆశ కలిగిన పాఠకుల మాటలే మాకోబలం

- ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

---

## టి వి బోధకుల్లారా..!

విశ్వాసుల్ని కనీసం ప్రార్థనైనా చేసుకోనివ్వరా?! మీకు చెబితే అదీ మీరే చేసేస్తారా? వారి గొంతును చనిపోయేవరకు దేవునికి వినబడనివ్వరా? యేసు తన శిష్యులకు ప్రార్థన నేర్పారన్నది మరిచారా? మిమ్మల్నే గ్రుడ్డిగా నమ్మే విశ్వాసులకు ప్రార్థన చేసుకోమని ఇంకెప్పుడు చెబుతారు? అలా చెబితే మీ ఆదాయం పోతుందన్న వ్యాపారాత్మక ధోరణి మీచే అలా చెప్పనివ్వట్లేదా?

- బ్రదర్ వైకెయార్ (మరింత విశ్లేషణ వచ్చే పేపర్లలో)

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# ఏకమై ఉన్నారా?

లోకంలోనే కాదు గాని క్రైస్తవుల్లో సహితం ఎందరు తమ భార్యలతో కలిసి తమ సేవ చేస్తున్నారు? లేక వ్యాపార బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు? మరెందరు తాము వెళ్లిన చోట్లకల్లా తమ భార్యలను తీసుకెళ్తున్నారు? తమ భార్యలను తమ సాటి వారికెందరికి పరిచయం చేస్తున్నారు? తమ కుటుంబీకుల్లోనైనా, స్నేహితుల్లోనైనా, లేక క్రైస్తవ సంఘాల్లోనున్న పెద్దలకైనా, విశ్వాసులకైనా ఎందరికి తాము తెలిసినట్లు తమ భార్య తెలుసు? తమ భార్యల ముఖ పరిచయం, సేవా తత్పరత తమకు పరిచయమున్నవారిలో ఎందరికి తెలుసు? మరెందరు ఆమె సేవను గుర్తించబగలుగుతున్నారు? అలా లేనటువంటి వారి జీవితాలు లోకంలో వర్థిల్లవు అన్న నిజాన్ని గుర్తించమంటున్న పెద్దల మాట నమ్మాలి. అది కేవలం పెద్దలమాటే కాదని గ్రహించాలి. అది సత్యదేవుని నిత్య సంకల్పం. ఆ సంకల్పమే అనాదిగా నెరవేరుతుంది. అందుకు విరుద్ధంగా కొందరు కన్పించినట్లు అనిపిస్తారే గాని వారి అభివృద్ధి నిజంకాదు, ఏదో ఓ రోజున వారు చతికిలపడక తప్పదు. లేదా ఆ లోపునే తమ భార్యల విలువను గుర్తించి లోకానికి పరిచయం చేస్తారు. తద్వారా దేవునికి అనుకూలమైన వారిగా మార్తారు. నేడు లోకంలో ప్రసిద్ధి పొంది ఆశీర్వాదకరంగా కన్పించిన, లేక కన్పిస్తున్న వారిని గురించి ఆలోచించండి. వారందరూ తమ భార్యలను తమతోబాటు లోకానికి పరిచయం చేసుకున్న వారిగానే కన్పడతారు. దేవుడు తొలి భార్యాభర్తలను దీవిస్తూ వారు ఏక శరీరమై ఉందురు అన్నారు. దాన్ని ఆచరణలో పెట్టువారు ఆ మాట చొప్పున దైవాశీర్వాదాన్ని నోచుకొంటారన్నది గుర్తించుట అవశ్యం. 'నరలోకం' ప్రతి పురుషుని విజయం 'వెనుక' స్త్రీ కారణం అంటుంది. 'పరలోకం' పురుషుడు స్త్రీ ఒకే శరీరం అంటుంది. పరలోక జ్ఞానం స్త్రీ వెనుక ఉండదంటూ నీతోనే నీలోనే ఉంటూ ఒకే శరీరంగా లోకానికి కన్పించాలంటుంది. భర్తకు 'సాటియైన' సహాయం భార్య అన్న దేవుని మాటే మనకు శిరోధార్యం. అలా కలసి సేవలు చేస్తున్న వారందరూ నేడు లోకంలో ఘనంగా కన్పడుతున్నారు. కావాలంటే పరిశీలించి చూడండి. భార్య భర్తలు కలసి మెలసి ఐక్యంగా చేస్తున్న ప్రతీ పనీ సఫలమౌతుంది. తద్వారా వారి పిల్లలూ ఆలాగుననే ఫలిస్తారు. ఇది బైబిలు బోధ.
అందరూ ఆచరించుట అవశ్యం.



(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పు చేర్పులతో మరలా ఇవ్వడమైంది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ శాస్త్రజ్ఞుల / మాట



# దేహం మట్టితో చేసిందా?

నేడు మనిషి తన ఆలోచనలతో ఎన్నో ఉపయోగకరమైనవి, అలాగే హానికరమైనవి ఆవిష్కరిస్తున్నాడు. ఉపయోగకరమైనవి ఎన్నైతే ఉన్నాయో అందుకు ధీటుగానే హానికల్గించేవి కూడా ఉన్నాయి. చివరకు మనిషే నాశనపాత్రుడై మానవ బాంబు రూపంలో విధ్వంసాలు సృష్టిస్తున్నాడు. ఇటువంటివన్నీ పుట్టేది ఆలోచనలోనే. మనిషి ఆలోచనే అభివృద్ధికైనా, నాశననికైనా ప్రధానమైనది. సాధారణంగా ఆలోచన 'బుర్ర'లోనే పుడుతుందని అనుకుంటారు. ఏ పనైనా సఫలీకృతంకాకపోతే 'మట్టిబుర్ర', 'మతిమరుపుబుర్ర'ని అనేకరకాలుగా తిట్టుకొనుట చూస్తున్నాం, వింటున్నాం. నిజంగా మనిషి 'బుర్ర' మట్టైతే పైన చెప్పబడిన ఆవిష్కరణలు జరుగుతాయా? దేవుడు ప్రారంభ నరుని మట్టితో చేసారని, నరునినుండి తీయబడిన ఎముకతో స్త్రీ చేయబడిందని బైబిల్ చెబుతుంది. ఆ తర్వాత ప్రతివారు వారినుండే పుడుతున్నారని చెబుతుంది. ఇది దేవుడు మానవజన్మకు పెట్టిన క్రమమది. టెస్ట్‌ట్యూబ్‌ల ద్వారా పుట్టించేందుకైనా మనిషి అవసరం తప్పనిసరి. చనిపోయిన తరువాత శరీరం శవంగా మారి మట్టైపోతుందనీ బైబిల్లో వ్రాయబడింది. బైబిల్ చెప్పిందే సత్యం. కాని మనిషి జీవించినంతవరకు శరీరం ఓ గొప్ప అద్భుతం. ఎందుకంటే అందున్న దేవుని ఆత్మ వర్ణణాతీతం. ఇది తెలియని కొందరు బ్రతికి ఉన్నా చనిపోయినా మనిషి దేహం మట్టేనని అంటారు. వారిని అవివేకులుగా భావించక వారికి వివేకంతో విశదీకరించాలి. అదెలాగో చదవండి..

చెట్టుతో కాగితాన్ని తయారుచేస్తారు కదా. తయారైయ్యాక కాగితాన్ని కాగితమని అంటామే గాని చెట్టునుండి వచ్చింది కదాయని చెట్టు అనము. అలా పిలుచుట హాస్యాస్పదంగా ఉంటుంది. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు.

కాబట్టి దేనినుండి ఏది తయారైందో తెలుసుకొనుట తప్పులేదు కాని ఎందుకు తయారైందో తద్వారా మనకున్న అవసరాలేంటన్నదని గ్రహించుటే ముఖ్యం. కాబట్టి మనిషి వృద్ధిచేసిన టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. సమాజశ్రేయస్సు నిమిత్తం మరిన్ని ఆలోచనలు కలగాలని దేవునిని వేడాలి. ఎందుకంటే ఆశీర్వాదాలోచనలు పుట్టించుట దేవుని చిత్తం. దైవపూరితమైన ఆలోచనలు లేకే నేడు లోకాన దుశ్చర్యలు జరుగుతున్నాయి. కడకు వారి దేహంతోనే అనేకులను మట్టుపెడుతున్నారు. నిజంగా దేవుని ఆత్మ నివసించే దేహం కలిగున్నారని వారు ఎరిగుంటే అలా చేయలేరు. దేహం విలువ తెలుసుకొని దేవునికి మహిమార్థంగా లోకాన బ్రతుకుతారు.

మానవ దేహం విలువ తెలుసుకుంటే దేవునికి మహిమార్థంగా బ్రతికేస్తారా? అనే ఆలోచన మీకు కలగొచ్చు. అవుననే అంటాను. అదెలాగో చెప్తున్నా చదవండి...

ఏదైనా వస్తువు కష్టార్జితంతో కొనుక్కొని ధ్వంసం చేయగలమా? చేయలేంగదా. దానిని ఎక్కడపెట్టాలో నిర్ణయించుకొని, అందరి దృష్టి దాని మీద పడి, దాని గూర్చి చర్చించుకోవాలని ఆలోచిస్తాం. అలాగే దేహం విలువ తెలిసిన వారు దానిని గాయపర్చుకోవడం, నాశనం చేసుకోవడంలాంటి దుశ్చర్యలకు పూనుకోరు. ఎదుటివారిని అలా చేయనివ్వరు. ఇది ముమ్మాటికి నిజం. అలా ఎవరాలోచిస్తారో వారిపై దేవుని దృష్టి వెంటనే కేంద్రీకృతమౌతుంది. దేవునిచే ప్రేమించబడతారు. దేవుడు ఒక్కడే. ఆయనే మనకు తండ్రి. మీ దేవుడు మా దేవుడు అనే తారతమ్యాలు, కులమత బేధాలు మనుష్యులకు తప్ప దేవునికి లేవు. కాబట్టి ఆయన అందరిని ప్రేమిస్తారు. ఆ ప్రేమతో అందర్నీ సక్రమమార్గాన నడుపుతారు.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

Online A/C : CHRISTAVANAADU, Current A/C : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC Code : ANDB0001396

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601 / 9490266640

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

# అభిషేకము యొక్క పరిచయము

"అవి అతిపరిశుద్ధమైనవిగా ఉండునట్లు వాటిని ప్రతిష్ఠింపవలెను. వాటిని తగులు ప్రతి వస్తువు ప్రతిష్ఠితమగును. మరియు అహరోనును అతని కుమారులును నాకు యాజకులై యుండునట్లు నీవు వారిని అభిషేకించి ప్రతిష్ఠింపవలెను" (నిర్గమ 30:29,30). కనుక అభిషేకమును గూర్చి అధ్యయనం కొరకు ముందుకు సాగుదాం. అభిషేకము పొందుకొనవలె ననుకుంటే క్రీస్తు శరీరమును సంఘములో నీ యొక్క స్థానమేమిటో తెలుసుకొని తీరాలి. "కాబట్టి, మీరు సమాధానమను బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణవినయముతోను సాత్వికముతోను నడచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను. శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మమొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా, ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు. అయితే మనలో ప్రతివానికిని క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణము చొప్పున కృప ఇయ్యబడెను" (ఎఫెసీ 4:1-7). దేవుడు అనుగ్రహించిన కృపావరమును పొందుకొని సరిగ్గా ఉపయోగించుటకు అభ్యసించాలి. మరొక విషయమేమనగా ప్రేమయందు ఐక్యత కలిగి ఉండాలి. సంఘములో ఐక్యత కలిగియుండినట్లయితే అభిషేకము ఒకరినుండి మరొకరి మీదికి ప్రవహించుటను అనుభవించగలము. ఒకవేళ ఆ ఐక్యత లోపించినట్లయితే అభిషేకము ద్వారా దేవుడే నియమించిన స్థానమును కోల్పోవచ్చును.

తలమీద ప్రోక్షింపబడిన ఆ అభిషేకతైలము ప్రతి అవయవమును తాకుతూ క్రిందివరకు పారుతున్న ఆ తైలము నీవుండవలసిన స్థానములో ఉన్నట్లయితే నీ మీద ప్రవహిస్తూ నీగుండా కూడా ప్రవహిస్తూ దేవుడు ఆయన పనిని తుదముట్టించుటకు మంచిదిగానే నీకప్పగింపబడిన పరిచర్యను తెలియజేస్తుంది.


బిషప్ ఎం.ఎ.పాల్

"సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము! అది తలమీద పోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని అంగీల అంచువరకు దిగజారిన పరిమళ తైలమువలె ఉండును. సీయోను కొండమీదికి దిగివచ్చు హెర్మోను మంచువలె ఉండును. ఆశీర్వాదమును శాశ్వతజీవమును అచ్చటనుండవలెనని యెహోవా సెలవిచ్చియున్నాడు" (కీర్తన 133:1-3).

1వ సమూయేలు గ్రంథం 16వ అధ్యాయములో దేవుని యొక్క అభిషేకము ఎలాగు నిరూపించబడెనో మూడు రకములుగా మూగ్గురు వ్యక్తుల జీవితాలలో చూడగలము.

మొదటిరకము వ్యక్తులు : వీరు నిపుణులు, నిష్ణాతులు, తలాంతులు కలిగిన వారు, విద్యాధికులు కానీ దేవునిచేత అభిషేకించబడిన వారు కారు. "అప్పుడు యేసు - చూచుకొనుడి, పరిసయ్యులు సద్దూకయ్యులు అనువారి పులిసిన పిండిని గూర్చి జాగ్రత్తపడుడని వారితో చెప్పెను. కాగా వారు - మనము రొట్టెలు లేనందునగదా (ఈ మాట చెప్పెనని) తమలో తాము ఆలోచించుకొనుచుండిరి. యేసు ఇది ఎరిగి అల్పవిశ్వాసులారా - మన యొద్ద రొట్టెలు లేవని మీరెందుకు ఆలోచించుకొనుచున్నారు? మీరింకను గ్రహింపలేదా? అయిదు రొట్టెలు అయిదు వేలందికి పంచిపెట్టినపుడు అదియైనను, ఏడు రొట్టెలు నాలుగు వేలమందికి పంచిపెట్టినపుడు ఎన్ని గంపెళ్ళు ఎత్తితిరో అదియైనను మీకు జ్ఞాపకము లేదా?" (మత్తయి 16:6-10). అభిషేకము లేకపోయినట్లయితే పరిచర్యలేనట్లే. అభిషేకించబడని వ్యక్తిని దేవుడు ఉపయోగించుకొనడు (దేవుని పరిచర్య కొరకు). యెష్షయి కుమారులలో ఒకడిని అభిషేకించుటకొరకు సమూయేలును దేవుడు పంపించాడు. అతని కుమారులలో ఏడుగురు అభిషేకించబడలేదు. సమూయేలును వారిలో ఎవ్వరిని అభిషేకించుటకు దేవుడు అనుమతించలేదు. సందేహము లేదు వీరు బలవంతులు, యుద్ధ నైపుణ్యము గలవారు. కాని అభిషేకించబడలేదు. ఎలియాబు నిష్ణాతుడే గాని అభిషేకించబడలేదు. "వారు వచ్చినపుడు అతడు ఎలియాబును చూచి నిజముగా యెహోవా అభిషేకించువాడు ఆయన ఎదుట నిలిచియున్నాడని అనుకొనెను" (1 సమూయేలు 16:6).

రెండవ రకము వ్యక్తులు : వీరు సౌలు వలె గతాభిషేక అనుభవంగలవారు. సౌలు బలశాలి, ఇశ్రాయేలీయులందరిలో పొడగరి. శరీరసౌష్ఠవం గలవాడు. అంతేకాక యుద్ధ ప్రావీణ్యత గలవాడు. అయినప్పటికీ దేవుని చిత్తమునకు అవిధేయత చూపిన కారణాన దేవుడు అభిషేకించి తనకిచ్చిన స్థానాన్ని కోల్పోయాడు. ఇది చాలా విచారకరము. దేవుడిచ్చిన అధికారాన్ని, రాజ్యాన్ని మరియు రాజరికమును కూడా కోల్పోయాడు.

న్యాయాధిపతుల గ్రంథములో సంసోను అనే వ్యక్తిని చూడవచ్చు. ఫిలిష్తీయుల గుండెలను భయముగా మారిన వ్యక్తి (న్యా॥ 16:20). తన ప్రజలను విమోచించుటకు ఎన్నుకొనబడిన వ్యక్తి. అద్భుతమైన అభిషేకమును దేవుడు సంసోనుపై ఉంచాడు. ఇతడు కూడా ఆ అభిషేకమును కోల్పోయాడు. ఏ పని కొరకు ప్రత్యేకింపబడినాడో (నాజీరు చేయబడినాడో) దానినుండి తొలగింపబడినాడు. కంటి చూపును కోల్పోయాడు. శత్రువుల చేతిలో బానిసగా మారిపోయాడు. దేవుని ఆత్మ తననుండి వైదొలగిపోయాడన్న నిజాన్ని గ్రహించలేకపోయాడు.

మూడవ రకానికి చెందినవారు : వీరు దేవుని యొక్క సంకల్పము చొప్పున పిలువబడి ఆయన ప్రజలకొరకు, ఆయన ఉద్దేశ్యమును నెరవేర్చుటకు అభిషేకింపబడినవారు.

ఉదాహరణకు దావీదు : తన అన్నలవలె బలవంతులు గాని యుద్ధశూరుడు గానికాదు. ఒక చిన్న గొఱ్ఱెల మందను కాచుకొనే పని అప్పగింపబడిన బాలుడు. అయినప్పటికీ దేవుని యొక్క అభిషేకము తన జీవిత గమనాన్నే మార్చివేసింది. తన స్థానాన్ని తన గమ్యాన్ని కూడా మార్చివేసింది. దావీదును గూర్చి స్వయంగా దేవుడే సాక్ష్యమిస్తున్నాడు (అపో.కా. 13:23,24).

ఈ మూడు రకాలకు చెందినవారు కాక మరొక రకం వారున్నారు. వారెవరంటే దేవునిచేత అభిషేకించబడిన దైవజనులను శపించేవారు, అసహ్యించుకొనేవారు, వారిని అగౌరవపరచేవారు.

ఉదాహరణకు - గొల్యాతు ప్రఖ్యాతి గాంచిన యోధుడు. ఇశ్రాయేలు దేశమంతటిలో ఒక్కడు కూడా అతని ఎదుట నిలవజాలలేకపోయాడు. రాజైన సౌలుతో సహా. అయితే చిన్నవాడైన దావీదు మీద ఉన్న దేవుని యొక్క అభిషేకము యొక్క శక్తిని చనిపోయినంత వరకు కానలేకపోయాడు. కనుక దేవుని చేత అభిషేకించబడిన దైవజనుని గాని, అతనిపైనున్న అభిషేకాన్ని గాని తక్కువ అంచనా వేయకూడదు. చాలా జాగ్రత్త వహించాల్సి ఉంది. అభిషేకించబడిన దైవజనునిలోనుండి ప్రవహించు అభిషేకం విషయంలో ఎంత జాగురూకత కలిగియుండాలో ఈ లేఖనాల పరిశోధన ఆదారంగా మనం గ్రహించాలి.

## 'క్రైస్తవనాడు' (ఎ.పి.) ప్రధాన కార్యాలయం అడ్రస్సు మారింది.
## పాఠకులు గమనించగలరు!

తండ్రియైన దేవుని ప్రేమ, మన ప్రభువైన యేసుక్రీస్తు కృప, పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసంతో 'క్రైస్తవనాడు' ప్రారంభించబడినప్పటినుండి 10వ, సంవత్సరంలో ప్రవేశించిన ఇప్పటివరకు మనుష్యుల దయను కూడా పొందుతూనే ఉంది. ఇకపై కూడా అట్టి విధంగానే 'క్రైస్తవనాడు' మున్ముందుకు సాగేందుకు పాఠకులైన మీ ప్రార్థనా సహకారాలూ ఎంతో అవసరం. 'క్రైస్తవనాడు' ప్రారంభించబడిన క్రీ.శ. 2006వ, సంవత్సరం నుంచి ఇప్పటివరకు అద్దెకున్న 6 అడ్రస్సులనుంచి మీకు అందించబడింది. ఇప్పటినుంచి ఈ క్రింది ఇవ్వబడిన 7వ, అడ్రస్సునుంచి ఇకపై మీకందించబడుతుంది. ఇదికూడా అద్దెకున్నదే. పాఠకులు గమనించి ఎప్పటివలె సహకరించగలరని మరోసారి కోరుతున్నాం. అడ్రస్సు : 13-410/1/2, అంబేద్కర్ నగర్, ఆరిలోవ, విశాఖపట్నం - 530 040.

'క్రైస్తవనాడు' ప్రధాన కార్యాలయానికి పర్మనెంట్ అడ్రస్సు కొరకు పాఠకులు తమ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం. ప్రభువు చిత్తమైతే మనందరి ప్రార్థనా సహకారాలను బట్టి 'క్రైస్తవనాడు' పేపరుకు పర్మనెంట్ అడ్రస్సు అతి త్వరలోనే లభిస్తుందని ఆశిస్తున్నాం. ఆశపడే ప్రాణాన్ని తృప్తిపరచే దేవున్నే మనం కలిగున్నాం. అందుకు దేవునికి స్తోత్రం. - ఎడిటర్

## ...ఇవా దేవుని సేవలు?!

**● చర్చి కడిగితే సేవ? ● చర్చిలో కుర్చీలు, చాపలు వేస్తే సేవ?**

**● వాల్‌పోస్టర్లు అంటిస్తే సేవ? ● మీటింగుల పాంప్లెట్స్ పంచడం సేవ?**

ఇలా సేవంటూ లేఖనాల్లో అవగాహనలేని వారిని, అమాయకుల్ని, యవ్వనస్థులైన స్త్రీలను, యువతను వాడుకొంటూ తమ పబ్బం గడుపుకుంటున్న పాస్టర్లు ఉండుట దౌర్భాగ్యం. పాస్టర్ల కుటుంబాల్లో పిల్లలు, స్త్రీలు, యవ్వనస్థులు మాత్రం ఆ సేవలు(?) చేయరు! వారికి ఆ సేవల ద్వారా లభించే ఫలితం అక్కర్లేదా అని ఆ యా సంఘటనలను, తద్వారా వీధుల్లో జరిగే చర్చలను చూస్తున్న, వింటున్న అనేకమంది బాధపడుతున్నారు. ఆ పాస్టర్లు చేస్తుంది లేఖనానుకూలమా అని ప్రశ్నిస్తున్నారు. దీనికి అటువంటి పాస్టర్లేం చెబుతారో మరి! - బ్రదర్ వైకెయార్



## చాకిరేవు



-ఎడిటర్

# ప్రార్థనంటే విలువుందా?

ఇప్పటి దినాల్లో అనేకులు కేవలం తమ తమ జీవితాలు 'లోకంలో' ఆనందంగా గడుపుటకు అవసరమయ్యే వాటి కొరకే ప్రార్థిస్తున్నట్లు చూస్తుంటాం! ప్రార్థన అందరూ చేయాల్సిందే. ప్రార్థనను గూర్చి క్రైస్తవలోకంలో ఒకమాట తరచూ వినబడుతుంది. అదేమంటే... ఒకరు ఇంకొరని తమకై ప్రార్థించమని చెబితే దానికి అర్థం ఏదో ఒక విధంగా సహాయం చేయాలనట! ప్రార్థించమని అడుగుటంటే కేవలం సహాయం చేయమని అర్థించుటేనట! అదే నిజమైతే అటువంటి ఉద్దేశం గలవారి ఆశను దేవుడు తీరుస్తాడా? సహాయం పొందుట కొరకు ప్రార్థనను అడ్డుపెట్టుకోవచ్చా?

**సహోదరులారా మా కొరకు ప్రార్థన చేయుడి.★**

అంటే సహకరించండని పరోక్షంగా చెప్పుటేనని క్రైస్తవలోకంలో అత్యధిక మిషనరీల భావన. సహకారం కోసం ప్రార్థనను అడ్డుపెట్టుకొన్నవారు ప్రార్థనాశక్తిని ఎరుగనివారే! ప్రార్థనంటే దేవునితో మాట్లాడుటని క్రైస్తవ పెద్దలెందరో చెప్తుంటారు.

దేవునితో మాట్లాడు అవకాశం మనకు ప్రార్థనిస్తే ఆ అవకాశాన్ని ఆశాశ్వతమైన ఈ లోక సంబంధమైన వాటిని అడుగుటకు వాడుకోవచ్చా?! ఒక వేళ అడిగారనుకోండి వాటిని దేవుడిస్తే వాటిని అనుభవించుటకు మన శరీరారోగ్యం బాగుండాలి కదా! అప్పటివరకు జీవించి ఉండాలి కదా? లోకానికి సంబంధించినవి మనం చేసుకొన్నవి. వాటిని మనం సంపాదించిన దనంతో కూర్చుకోవచ్చు. వాటికంటే మంచి వాటినీ కొనుక్కోవచ్చు. కాని శరీరానికి సంబంధించిన ఆరోగ్యాన్ని, కుటుంబ సంక్షేమాన్ని ఎవరిస్తారు? దేవుడేకదా. శరీరానికి సంబంధించి ఏ రుగ్మత వచ్చినా ధనంతో బాగుచేసు కోగలమనకొనుట కేవలం అమాయకత్వం మాత్రమే. అదే నిజమైతే ఈ లోకంలో ధనవంతులెవరూ అనారోగ్యంతో ఉండరు, చావుకులోనవరు. కాబట్టి మన వల్ల కానివాటిని అనగా మానవులకు అసాధ్యమైన వాటికొరకు దేవుని వేడాలి. అతి స్వల్ప విషయాలనకొరకు ఎదుటి వారిని ప్రార్థించమని అడుగుతూ వారికి లోకువ కారాదు. అత్యున్నతమైన దేవునితో మాట్లాడునప్పుడు మనం కోరేది అత్యున్నతంగానే ఉండాలని గుర్తుంచుకొనుట అవశ్యం. ఉదాహరణగా వీధికాలువకు గట్టుకట్టించమని మనతో ముఖాముఖిగా మాట్లాడుటకు అవకాశమిచ్చిన ముఖ్యమంత్రిని అడుగుతామా? అడగలేముకదా. వీధికాలువలను గూర్చి వార్డు మెంబర్లను అడగాలి. అలాగే పనిని బట్టి మనమడిగే నాయకుల స్థాయి మారుతుంది. ఇప్పుడైనా ఆలోచించండి! అందరికి అధికారి, పరిపాలకుడైన ప్రభువును అడిగేది ఎట్టి విధమైనదిగా ఉండాలో! మా కొరకు ప్రార్థించండి అని ఒకరి కొకరు 'ఫ్యాషను'గా చెప్పుకొనుట అత్యంత బాధాకరమని దేవుని మనసెరిగిన క్రైస్తవ పెద్దలెందరో అభిప్రాయపడుతున్నారు. వారి మాటల్లో గల ఆవేదనే నేను మీకీ శీర్షిక వ్రాయుటకు అవకాశం కల్పించింది. ప్రార్థించండి! అని ఇకపై ఎవరూ ఎదో మామూలుగా అనరాదని వారభిప్రాయమే కాదుగాని నా అభిప్రాయం కూడా. వారి మాటల్లో నాకైతే ఎంతో నిజం కనబడుతోంది. మీకెలా అన్పిస్తుందో మాకు వ్రాయండి. అనేకుల అభిప్రాయాలు మరెందరో ప్రభువునెరుగుటకు మేలు చేస్తాయని మా నమ్మకం. మనం కోరేవి దేవుని దృష్టిలో గొప్పవిగా కనబడాలి. అవి దైవోద్దేశాన్ని నెరవేర్చునవై ఉండాలి. మన ఉద్దేశాలను నేరవేర్చుకొనుటకు కోరేకోర్కెలు దేవుడెప్పటికి తీరుస్తాడో చెప్పలేం. ఆయన చిత్త ప్రకారం మనమేది అడిగినా అది వెంటనే నెరవేర్చే దేవునినే మనం కలిగియున్నామని ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. ఆయనకు మనం పిల్లలం. పిల్లలకోర్కె తీర్చుట తండ్రికిష్టమే. కాబట్టి మనకోరే కోరిక వల్ల వచ్చినవేవైనా మనల్ని దేవునికి దూరం చేస్తాయెమోనని జాగ్రత్తగా చూచుకోవాలి. దేవునిని, ఆయనను ఆనందింపజేసే విధంగాను, దేవుని పనులు నెరవేర్చుటకు ఉపయో గకరమైనవిగాను ఉన్నవాటిని మనం కోరితే దేవుడు తప్పక అనుగ్రహిస్తారు. అది తెలిసినా మనలో కొందరు ఎన్నాళ్ళనుండో ప్రార్థిస్తూ అడుగుతున్ననూ పొందని వారుగానే కనబడతారు. ఇంకొందరు గొప్పగా ప్రార్థిస్తామని చెప్తుంటారు. ప్రార్థనకే అధిక సమయం వెచ్చిస్తామని చెప్పువారును గలరు. కాని వారి ప్రార్థనలకు జవాబులేదంటుంటారు. అంటే వారి కోర్కెకలు తీరుట లేదని గ్రహించవచ్చు. ఎందుకిలా జరుగుతుందని వారికై వారు ఆలోచించుకోవాలి.

**జనులు నీ ధర్మశాస్త్రము ననుసరింపక పోయినందుకు నా కన్నీరు ఏరులై పారుచున్నది.★**

అంతగా మేము ప్రార్థిస్తున్నను శ్రమలెందుకు వస్తున్నాయని అట్టి వారు ఆలోచించుకోవాలి. వీరిలో మరికొందరైతే దేవుని పనులు చేస్తున్నామని చెప్తుంటారు. అంటే ధర్మాలు, సహాయాలు, రోగులకొరకు సహాయం, దేవునికే ఆలయాలు, అన్నదానాలు మొదలగు నవన్నమాట! అయినను వారి క్రియలు వారిని అనేక సార్లు కాపాడలేక పోవుటను చూస్తుంటాం. అటువంటివారు ఒకటి ఆలోచించాలి. దేవుని పనులంటే అవేనా? అవే అయితే అటువంటి పనులు క్రైస్తవేతరులెందరో చేస్తున్నారు. వారికి వీరికి తేడాఏంటి? వారికి బైబిలు లేదు. యేసుక్రీస్తునెరుగరు. తేడా ఇరువురి మధ్య బైబిలు కనబడుతుంది. తద్వారా క్రైస్తవులు యేసుక్రీస్తుని తెలుసుకుంటుంటారు. తెలుసుకుంటున్న వీరు క్రీస్తు పనులు సంపూర్తి చేయాలికదా. చెయ్యాలంటే క్రీస్తు ఏమి చేయయ్యమన్నారని గ్రహిస్తే... సర్వలోకానికి వెళ్ళి సువార్త చెయ్యమన్నారు. అందువల్ల మన బ్రతుకుకాలంలో క్రీస్తుసువార్త మనకందుబాటు లో ఉన్నలోక భాగంలో ప్రకటించాలి. అందులో భాగమే అనాథలను విదవండ్రులను ఆదరించుట. దేశాధికారులను నాయకులను గౌరవించుట. దేశసార్వభౌమత్వాన్ని కాపాడుట. దేశాభివృద్ధిలో పాలుపంచుకొనుట. తద్వారానే క్రైస్తవులకున్న ప్రేమను లోకానికి కనబర్చగలం. అట్టి ప్రేమ మనకు కేవలం యేసుక్రీస్తును నమ్మి అనుసరించుటవల్ల మాత్రమే లభించిందని లోకానికి సాక్ష్యంగా మన జీవితం సాగాలి. మనం లోకంలో క్రీస్తుకు సాక్షులం. మనకుంటుంబాలతో సహదేవుని మహిమ పరచాలి. అటువంటి ప్రేమ మనం కుటుంబాలతో సహా కలిగివుంటే మనమేమి అడిగినను మనయందు మహిమ పొందుటకు ఆయన నెరవేర్చును. మన తప్పులను అనుక్షణం క్షమిస్తూ సరిచేస్తూ మనల్ని లోకానికి ఘనంగా చూపే దేవున్నే మనం కలిగున్నాం. మనమలా జీవిస్తూ ప్రార్థిస్తాద్దాం! ప్రార్థనకు జవాబు వెంటనే పొందుదాం!! మా కొరకు ప్రార్థించండి! అని ఎదుటివారిని అడిగినవారు వారి కొరకు ప్రార్థిస్తున్నారా అన్నది ఎవరికి వారు చూసుకోవాలి. ప్రార్థించనున్నప్పుడు కొన్ని అక్కరలు చెబుతారు. వారికోసం ఎదుటివారు ప్రార్థిస్తే వీరి అక్కరులు తీరుతాయని నమ్మకం. వీరి అక్కరలు తీరితే వీరు అన్ని విధాలా అభివృద్ధి పొందితే ఎదుటివారు వీరికి కనబడ్తారా అన్నదీ ఓ ప్రశ్నే. క్రైస్తవులలా ఉండరాదు. ఒకరి బాగుకోసం ఇకరు 'మనస్ఫూర్తిగా' ప్రార్థించువారే క్రీస్తు మనసెరిగినవారు. అపుడే మన బ్రతుకుల్లో దైవశక్తితో అద్భుతాలు చూస్తాం. అనేకులకు కనబర్చుతాం. అందరము సమృద్ధిగా ఉంటూ ఏకాత్మ కలిగినవారమవుతాం. ప్రార్థనలవల్ల మనకు ఏమి లభించినా అది ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించుటకు ఉపయోగించాలి. అపుడే మనము, మనకుటుంబాలు బహు ఆశీర్వాదానికి లోనై 'మహిమ' పరచబడతాయి. అట్టి ఆశీర్వాదం పొందుటకైనా మన కున్నదాంట్లోనే 'ప్రభువు వాక్యముశీఘ్రముగా వ్యాపించుటకు సహకరిద్దాం. దేవుని లేఖనాన్ని నెరవేరుద్దాం.'

**తుదకు సహోదరులారా! మీలో జరుగుచున్న ప్రకారము ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును మేము మూర్ఖులైన దుష్టమనుష్యుల చేతిలో నుండి తప్పింపబడు నిమిత్తమును మాకొరకు ప్రార్థించుడి. ★**

**మీరు సంపూర్ణులు కావలెననియే ప్రార్థించుచున్నాము ★**

# అపవిత్రత



- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్',
రాం నగర్,
(హైద్రాబాద్)

నీవు నీ హృదయములో నుండి తొలగించుకొనవలసిన మరియొక పాపము **'అపవిత్రత'**. మనము ఆరాధించే దేవుడు పవిత్రుడు, నిర్దోషి, నిష్కల్మషుడు, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నావాడు కాబట్టి ఆయన పిల్లలమైన మనము ఆయనను పోలి పవిత్రముగా జీవించాలి. అపవిత్రుడు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేడని అపొ.పౌలు తన పత్రికలలో వ్రాస్తున్నాడు.

**'వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడైయున్న లోభియైనను క్రీస్తు యొక్కయు దేవునియొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును.'**

కాబట్టి మన హృదయములో నుండి సమస్తమైన అపవిత్రతను తొలగించుకొని ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకోవాలి. యేసు రక్తము సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేస్తుంది.

**'మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.'**

– 1యోహాను 1:9

మన గృహములోనైనా, మనము వేసికొనే బట్టలమీదైనా మురికి పడితే అది తొలగించుకొనే వరకు మనకు నెమ్మది ఉండదు. దానిని పోగొట్టుకోవడానికి ఎన్నో ప్రయత్నములు చేస్తాము. అలాగుననే నీ హృదయము ఎప్పుడూ పవిత్రముగా ఉండాలనే తపన నీకుండాలి. దేవుడు విశ్వాసిని గొఱ్ఱెలతో పోల్చాడు. ఎందుకంటే గొఱ్ఱెకు ఏదైనా మురికి అంటితే ఎన్ని ప్రయత్నములు చేసైనా దానిని వదిలించుకుంటుంది. కొందరు కడిగిందే కడుగుతు శుభ్రపరిచిందే శుభ్రపరుస్తు బాహ్యమైన పవిత్రత కొరకు ప్రయాసపడుతుంటారు. పరిశుద్ధాత్మకు ఆలయమైన నీ హృదయమును పవిత్రముగా కాపాడుకోవడానికి ఇంకెంత ప్రయాసపడాలి. ప్రతి ఉదయముననే యేసురక్త ప్రోక్షణ క్రిందకు రావాలి. ఈ పాప ప్రపంచములో ఇహలోక మాలిన్యము నిన్నంటకుండ పవిత్రునిగా కాపాడుమని ప్రార్థించాలి.

**'అగ్నిలోనుండి లాగినట్టు కొందరిని రక్షించుడి, శరీరసంబంధమైనవారి అపవిత్ర ప్రవర్తనకు ఏ మాత్రము నొప్పుకొనక దానిని అసహ్యించుకొనుచు భయముతో కొందరిని కరుణించుడి.'**

– యూదా 1:23

మానవుని శరీరమునకు ఆత్మకు మధ్య ఎప్పుడూ పోరాటమే ఉంటుంది. పరిశుద్ధాత్మచేత నింపబడినప్పుడు శరీరేచ్ఛలను జయించి ఆత్మానుసారముగా నడుచుకుంటారు. దైవకార్యములకు ప్రాముఖ్యత ఇస్తారు.

**'ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు.'** – గలతీ 5:16,17

ఉదయమే లేచి ప్రార్థించాలి, వాక్యము చదవాలి, దైవకార్యములు ఆసక్తితో చేయాలనే ఆశ నీకుంటుంది గాని శరీరము దానికి ఒప్పుకోదు. శరీరమును జయించాలంటే ఉపవాస ప్రార్థన చేయాలి. కొందరు క్రొత్త నిబంధనలో ఉపవాసముండే అవసరము లేదని అంటారు గాని యేసు ప్రభువే ఉపవాసముండి ప్రార్థిచాడు. నీ శరీరము పాపపు ఇచ్ఛలకు ప్రేరేపిస్తుంది గాని ఆత్మనియమము ద్వారా పాపపు ఇచ్ఛలను అణచివేస్తు ముందుకు సాగాలి. శరీర కార్యములు నీలో ఉంటే దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేవు. అందుకే ప్రార్థన చేస్తే – **'సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును.'**

– రోమా 16:20

అపవిత్రమైన తలంపులు పాపపు ఇచ్ఛలు నీలో ప్రవేశించినప్పుడే వాటిని అణచివేయాలి. మీ ఇంటికి దొంగ వస్తున్నాడంటే అతనిని ఆహ్వానించి టీ ఇచ్చి సోఫాలో కూర్చోబెడతావా? రాకుండ ఉండటానికి ఎంతో భద్రముగా తలుపుకు తాళము వేసి ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాము. వానిని తరిమివేస్తాము. దొంగ దొంగతనము నాశనము కీడు చేయడానికే వస్తాడు. అలాగుననే సాతానుడు నీ హృదయములో ప్రవేశిస్తే దేవుడు నీకనుగ్రహించిన ప్రతి ఆశీర్వాదమును ఎత్తికొని పోతాడు. నిన్ను నష్టములోకి కీడులోకి నెట్టివేస్తాడు. కావున అపవిత్రమైన ఆలోచనలు చెరపెట్టి బంధించాలి. నీ తలంపులే క్రియారూపము దాల్చి నీ స్వభావము మారిపోతుంది. కాబట్టి ఎల్లప్పుడు పవిత్రమైన తలంపులతో నీ హృదయమును నింపుకోవాలి. అపవిత్రమైన మాటలు, అపవిత్రమైన క్రియలు, అపవిత్రమైన చూపులు మానుకోవాలి. నీ ఆత్మను దేహమును నశింపజేసి కీడు కలుగచేసే ప్రతి అపవిత్రమైన దానిని నీలో నుండి తొలగించుకోవాలి. నీ హృదయము నిండా దేవుని వాక్యము నింపుకుంటే పాపము జోలికి వెళ్లవు. ఆయన వాక్యము నిన్ను నిత్యము పరిశుద్ధమైన పవిత్రమైన మార్గములో నడిపిస్తుంది.

కొందరు యౌవనస్థులు అశ్లీల చిత్రములకు, అశ్లీల సాహిత్యమునకు బానిసలవుతారు. అది నీ కన్నుల గుండా ప్రవేశించి నీ హృదయమును అపవిత్రపరుస్తుంది. దాని ద్వారా నీ భవిష్యత్తు పాడవుతుంది. అందుకే అపొ.పౌలు భక్తుడు జారత్వమునకు దూరముగా పారిపోవుడని హెచ్చరిస్తున్నాడు.

**'జారత్వమునకు దూరముగా పారిపోవుడి. మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నది గాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేసియున్నాడు. మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి.'**

– 1 కొరింథీ 6:18–20

మనము యేసు రక్తముతో కొనబడినవారము. మన విలువ ఎరిగి పాపము చేయడానికి భయపడాలి. క్షయమైన వెండి బంగారముల చేత మనము విమోచింపబడలేదు గాని పవిత్రుడైన యేసు రక్తము చేత విమోచింపబడ్డాము. అందుకే ఎల్లప్పుడు పవిత్రముగా జీవించాలి.

**'పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువులచేత మీరు విమోచింపబడలేదుగాని అమూల్యమైన రక్తముచేత అనగా నిర్దోషమును నిష్కలంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత, విమోచింప బడితిరని మీరెరుగుదురు గదా.'** – 1 పేతురు 1:18,19

**'నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి.'**

– 1 పేతురు 1:14–16

మన దేవుడు పరిశుద్ధుడు. పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని నిత్యము కోటానుకోట్ల దూతలు ఆయనను స్తుతిస్తున్నారు. కావున ఆయన పవిత్రమైన రక్తము చేత విమోచింపబడిన మనము పరిశుద్ధముగా జీవించాలి. అపవిత్రమైన కార్యములు చేయకుండా దేహముతో దేవుని మహిమపరచాలి.

'మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమైయున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు.' – 1 కొరింథీ 3:16,17

నీవు దేహమనే దేవుని ఆలయమును ఎప్పుడూ పవిత్రముగా కాపాడుకోవాలి. ఎవరైనా దేహమనే ఆలయమును పాడుచేస్తే అట్టివారిని దేవుడు పాడుచేస్తాడు. అంటువ్యాధులు సోకితే అట్టివారిని, ఇతరులకు ఆ వ్యాధులు అంటుకోకుండా క్వారంటైన్ హాస్పిటల్‌లో వేస్తారు. అలాగే పాపమనే అంటువ్యాధి నీకు సోకకుండ, నీలో ప్రవేశించకుండ అట్టివాటికి దూరముగా పారిపోవాలి.

**'మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగియుండుటయే దేవుని చిత్తము.'** – 1థెస్సలో. 4:3–5

నీవు జారత్వమునకు దూరముగా ఉండటమే దేవుని చిత్తము. మంటి ఘటములైన మనలో దేవుడు తన మహిమైశ్వర్యమును నింపాలంటే ఏ విధమైన అపవిత్రత నీకు సోకకుండ నీ ప్రవర్తనను జాగ్రత్తగా కాపాడుకోవాలి. పరిశుద్ధమైన హృదయములోనే పరిశుద్ధాత్ముడు నివాసము చేస్తాడు.

కొందరు స్త్రీలు భర్తలను పాపము చేయడానికి ప్రేరేపిస్తారు. లంచము తీసుకురమ్మని అంటారు. లంచగొండితనము కూడ అపవిత్రతే. లంచగొండితనము నిన్ను అభివృద్ధిలోకి తీసుకురాదు.

**'మోసము చేసి తెచ్చుకున్న ఆహారము మనుష్యులకు బహు ఇంపుగా ఉండును. పిమ్మట వాని నోరు మంటితో నింపబడును.'**

– సామెతలు 20:17

ఇతరులను మోసగించి సంపాదించిన డబ్బు నీ ఇంట్లో ప్రవేశిస్తే అది నీకు శాపగ్రస్తమయిపోతుంది జాగ్రత్త! అపవిత్రత అంటే కేవలము జారత్వమనే కాదు. త్రాగడము, మితిమీరి తినడము, తిరుగుబోతుతనము, సోమరితనము, వదరుబోతుతనము, అతి నిద్ర ఇవన్ని కూడ నీ దేహమును చెరిపే అపవిత్రమైన కార్యములే. నీ దేహమును చెరిపేది ఏదైనా నీలో నుండి తొలగించుకోవాలి. ఈ రోజుల్లో యౌవనబిడ్డలు వైన్ షాపుల ముందు బారులు తీరి నిలబడుతున్నారు. త్రాగుడుకు మత్తుపదార్థములకు బానిసలైపోతున్నారు. అట్టి కుటుంబములలో ఏమి నెమ్మది ఉంటుంది? కొందరు మితిమీరి తిని వ్యాధిగ్రస్తులవుతున్నారు. తిండిమీద నియంత్రణ ఉండాలి. అనేకమంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. వైద్యులేమంటున్నారంటే ఆహారపు అలవాట్లు మార్చుకొని చాలా మితముగా తినమంటున్నారు.

**'త్రాగుబోతులును తిండిపోతులును దరిద్రులగుదురు. నిద్రమత్తు చింపిగుడ్డలు ధరించుటకు కారణమగును.'**

– సామెతలు 23:21

ఇన్ని రోజులు తిని త్రాగి నీ యిష్టానుసారముగా జీవించావేమో గాని ఇప్పుడు నిన్ను నీవు సరిచేసుకోవాలి. ప్రొద్దుతిరుగుడు పువ్వు సూర్యుని తట్టు తిరిగినట్లు నీవు నీతి సూర్యుడైన యేసుక్రీస్తు తట్టు తిరగాలి.

**'క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి. శరీర విషయములో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలిన కాలము ఇకమీదట మనుజాశలను అనుసరించి నడుచుకొనక, దేవుని ఇష్టానుసారముగానే నడుచుకొనునట్లు పాపముతో జోలి యిక నేమియులేక యుండును. మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు మొదలైనవాటియందు నడుచుకొనుచు, అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుండుటకు గతించినకాలమే చాలును.'**

– 1 పేతురు 4:1–3.

ఇంత వరకు నీవు చేసిన అపవిత్రమైన హేయకార్యములను విడిచిపెట్టాలి. యేసురక్తము ద్వారా కడుగబడి క్రొత్త జీవితము జీవించు. నీవు పశ్చాత్తాప హృదయముతో ప్రార్థిస్తే పరిశుద్ధాత్మ దేవుడు నీవు పరిశుద్ధముగా జీవించడానికి సహాయం చేస్తాడు.

'మీ అపవిత్రత యావత్తు పోవునట్లు నేను మీ మీద శుద్ధజలము చల్లుదును, మీ విగ్రహముల వలన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను. నూతన హదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను.'

– యెహెజ్కేలు 36:25–27

**ప్రార్థన** : ప్రభువా, అపవిత్రులు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేరని, దేహమును పాడుచేసేవారిని నీవు పాడుచేస్తావని నీ వాక్యము నుండి నేర్చుకున్నాము. కాబట్టి సమస్తమైన దుర్నీతి నుండి అపవిత్రమైన కార్యముల నుండి మాకు విడుదల దయచేయి. పవిత్రముగా పరిశుద్ధముగా జీవిస్తు నీ కట్టడలు అనుసరించి నడవడానికి సహాయము చేయుమని యేసు నామములో అడుగుతున్నాము తండ్రీ. ఆమెన్!

# ఇది నిజం కాదా?!

ఏ మిషనరీ లేక పాస్టరు... విదేశీయులతో మీటింగులు లేక గెట్‌టుగెదర్ లాంటివి పెట్టారంటే చాలు క్రొత్త కార్లు, బిల్డింగులు, స్థలాలు, లేక అధునాతన గృహోపకరణాలు కొన్నట్లే! అలా కాకుంటే విదేశాలు వీరెళ్లొచ్చినా చాలు...! పై చెప్పబడినవన్నీ కొన్నట్లే? ఇలా అనేకమంది విశ్వాసులు రెండు తెలుగు రాష్ట్రాలంతటా తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. ప్రియపాఠకులూ! మీ ప్రాంతాల్లో అలాంటి వారిని గురించి మీకు తెలిస్తే వెంటనే మాకు తెలియజేయండి. సేవకు ఇవ్వబడిన సొమ్ముతో సొంతాస్తులు కూర్చుకొంటూ విలాసాలు వెలగబెట్టుట సేవకాదని వారికి గుర్తు చేద్దాం. తద్వారా వారు మార్పు చెందాలి. సేవ బలపడాలి, మన ప్రభువైన యేసుక్రీస్తు మహిమ పర్చబడాలి. మనందరికి ఆశీర్వాదకారణమదే కావాలి. ఏమంటారు? ఔనంటే వెంటనే అట్టివారి వివరాలు ఫోన్, ఎస్ఎమ్మెస్, ఈమెయిల్ ద్వారా తెలియజేయండి. ప్రభువు మనకు తోడైఉండి నడిపించి, బలపర్చి, ఘనపర్చును గాక! – ఆమెన్.

**టిప్స్ :**

- వేపుళ్లలో ఉప్పు ఎక్కువయితే కొద్దిగా సెనగపిండి చల్లండి. కూరముక్కలు కరకరలాడుతూ.. రుచిగా ఉంటాయి.
- బహుమతులు ప్యాక్ చేసే కాగితాన్ని పారేయకండి. దానిపై న్యూస్ పేపర్‌ను ఉంచి తక్కువ వేడితో అక్కడక్కడా ఇస్త్రీ చేస్తే మరోసారి గిఫ్ట్‌ర్యాంపింగ్ చేసేందుకు ఉపయోగపడుతుంది.
- కోడిగుడ్లని పగలకొట్టి పాత్రలో వేసే ముందు ఆ పాత్రని కడగడం మర్చిపోవద్దు. దీని వల్ల వాటిని శుభ్రపరచడం తేలిక.

# డిసెంబర్ ప్రాముఖ్యత.. నాడు!



**డిసెంబర్ 3**

➤ క్రీ.శ.1884లో రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు, భారత ప్రథమ రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ బీహార్‌లో జన్మించారు.

➤ క్రీ.శ. 1967లో దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్‌లోని జార్జ్‌షూర్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ క్రిస్టియన్ బెర్నార్డ్ చరిత్రలో తొలిసారి ఓ గుండె మార్పిడి శస్త్రచికిత్స చేశారు.

➤ క్రీ.శ. 1991లో ప్రశ్నోత్తరాల సమయం మొట్టమొదటిసారిగా టీవీలో ప్రసారమైంది.

**డిసెంబర్ 4**

➤ క్రీ.శ. 1924లో గేట్ వే ఆఫ్ ఇండియాను అప్పటి వైస్రాయ్ ఎర్ల్ ఆఫ్ రీడింగ్ ప్రారంభించారు.

➤ క్రీ.శ. 1971 నౌకాదళ దినోత్సవం. పాకిస్థాన్‌లోని కరాచీ హార్బర్‌పై 'ఆపరేషన్ ట్రైడెంట్' పేరుతో భారత నౌకాదళం జరిగిన సాహసోపేతమైన పోరాటానికి గుర్తుగా ఏటా డిసెంబర్ 4న 'నౌకాదళ దినోత్సవం' జరుపుకొంటున్నాం.

**డిసెంబర్ 5**

➤ క్రీ.శ. 1958లో రెండో ఎలిజబెత్ రాణి బ్రిటన్‌లో సబ్ స్క్రైబర్ ట్రంక్ డయలింగ్ సర్వీసు (ఎస్‌టిడి) ప్రారంభించారు. బ్రిస్టల్ నుంచి ఎడింబర్గ్‌లోని లార్డ్ ప్రొవోస్ట్‌కు ఫోన్ చేసి హలో చెప్పారు.

➤ క్రీ.శ. 1972లో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జ్ఞాపకార్థం ఒంగోలుజిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారు.

**డిసెంబర్ 6**

➤ క్రీ.శ. 1956లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరణం.

➤ క్రీ.శ. 1897లో మోటరైజ్డ్ ట్యాక్సీక్యాబ్‌లు నడిచిన తొలి నగరంగా లండన్ చరిత్ర పుటలకు ఎక్కింది.

**డిసెంబర్ 7**

➤ క్రీ.శ. 1941లో రెండో ప్రపంచయుద్ధంలో అమెరికాలోని పెరల్‌హార్బర్‌పై జపాన్ దాడి చేసింది.

➤ క్రీ.శ. 1972లో చంద్రుడిపైకి మనిషికి పంపేందుకు నాసా తలపెట్టిన అపోలో మిషన్‌లో ఆఖరి వ్యోమనౌక అపోలో–17 ప్రయోగం. దీని తర్వాత చంద్రుడిపైకి మనిషిని పంపే ప్రయోగాలకు నాసా స్వస్తి పలికింది. భూమికి 45వేల కిలోమీటర్ల ఎత్తులో అపోలో 17 తీసిన భూమి ఫొటోగ్రాఫ్ 'ద బ్లూ మార్బుల్'గా ప్రసిద్ధి చెందింది.

*మరికొన్ని 15 పేజీలో...*

# సృష్టికర్త..



కొమ్మలనడుమ-రెమ్మలమీద-కోయిలమ్మ నడిగా!
ఎవరిచ్చారమ్మ-నీకు- ఈ - సుస్వరగళం?
నిన్ను - నన్ను - సృజించిన - సర్వాధికారి - సత్యదేవుడు - యెహోవ సుమ్మా.

హరిణమునడిగా - హంసనడిగా!
ఎవరిచ్చారమ్మ మీకు - కనులకింపైన ఈ సొగసు?
నిన్ను - నన్ను - సృజియించిన - అపురూప శిల్పి - అతిసుందరుడు యెహోవా సుమ్మా.

విరజాజులనడిగా - సిరిమల్లియనడిగా!
ఎక్కడివమ్మ - ఆ సుపరిమళాలు మీకు?
నిన్ను - నన్ను - సృజియించిన - కర్పూరజటామాంసి - సృష్టిదాత -
కరుణారస - వాత్సల్యుడు యెహోవా సుమ్మా.

చుక్కలనడిగా - చుక్కలనడుమ - ఆ చంద్రుని అడిగా!
ఎవరునింపారమ్మ - ఆ జిలుగు వెలుగులతో మిమ్ము?
నిన్ను - నన్ను సృజియించిన - అపరతేజోమయుడు - నీతి భాస్కరుడు - యెహోవా సుమ్మా.

ఇంద్రధనస్సునడిగా - సంధ్యాసమాయాన్ని అడిగా!
ఎక్కడివమ్మ - ఆ రంగు రంగుల రమ్యాలు మీకు?
నిన్ను - నన్ను - సృజియించిన ధవళవర్ణుడు - రత్న వర్ణుడు- యెహోవా సుమ్మా.

గూటిలోన గువ్వనడిగా - గూడబాతు నడిగా!
ఎవరు నేర్పారమ్మ మీకు - ఆ బుడిబుడి వడివడి నడకలు?
నిన్ను - నన్ను సృజియించిన - నింగినున్న నిత్యనివాసి యెహోవా సుమ్మా

**సహోదరి వివేకవతి. జో**
విజయనగరం

## ఎవరైనా మీ బైబిలు లో తప్పులున్నాయంటే... తగు జవాబులతో వివరించి ఒప్పించాలి. అంతేగాని మీ గ్రంథాల్లోనూ తప్పులున్నాయనుట భ్రష్టత్వానికి పరాకాష్ట!

మన కుటుంబీకుల ప్రవర్తనల్లో ఎవరైనా పొరబాట్లున్నట్లు భావించి మనకు తెలిపితే అవి సద్విమర్శలుగా స్వీకరించాలి. అందుకు తగ్గ వివరణతో ఆయా ప్రవర్తనల్లో చెడు లేకుంటే లేదని చెప్పాలి. వారు అపోహపడ్డారని నిరూపించగలగాలి. అది సంస్కారుల లక్షణం. అంతేగాని వారిని పట్టుకొని మీలోను, మీ కుటుంబీకుల్లోను అంతకు మించిన పొరబాట్లున్నాయి అని ఎదురు చెప్పుట కుసంస్కారం. వారికి అది కోపోద్రేకాన్ని కల్గిస్తుందేగాని మనయెడల సద్భావం కల్గించదన్నది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. మనల్ని ప్రశ్నించిన ఎదుటివారిని చిరునవ్వుతో పలుకరించి మన కుటుంబ సాక్ష్యాన్ని నిరూపించుకొనుటే శ్రేయస్కరం. నిరూపించుటకు మన సాక్ష్యం లోకంలో బాగుండాలి. ఎప్పుడూ అలా ఆలోచించండి! బైబిల్లో తప్పులున్నాయంటే వారు ప్రశ్నించే వాటిని విని తగు వివరణ ఇవ్వాలి. బైబిల్లో వ్రాయబడి ప్రపంచానికి తెలియబడుతున్న తండ్రియైన దేవునిలోను, మన ప్రభువైన యేసుక్రీస్తులోను ఎటువంటి తప్పులు లేవుగా! వారి మహోన్నతత్వం వివరించుటకు సంకోచమెందుకు? బైబిలు చదువని వారికి, చదివింది గ్రహించని వారికి అన్నీ సంకోచాలే. కాబట్టి వారు చెప్పలేరు. క్రైస్తవనాడు పాఠకులు అలా కారాదనే మా ఆకాంక్ష. అందుకోసమే బైబిల్లో గల అనేక సంగతులను వివరించుటకై క్రైస్తవనాడు మొదట్నుంచీ బహు సంతోషంతో సంకల్పించింది. ఆ సంకల్పాన్ని సంపూర్ణంగా నెరవేర్చుకోవాలంటే యేసు దగ్గరకే వెళ్లాలని మత్తయి 11:28లో చూడగలం. అందుకే ప్రతి ప్రశ్నకు యేసు (వాక్యం) నొద్దకు క్రైస్తవనాడు వెళ్తుంది. 'నా దగ్గరకు వచ్చి నేర్చుకొనుడి' అని యేసుక్రీస్తువారే అభయమిచ్చారు. బైబిలు చదువుతూ ధ్యానిస్తుండగా గ్రహింపును ఇచ్చేది ఆయనే. అది మా యెడలనూ నెరవేరుస్తున్న 'దేవునికి స్తోత్రము'.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.